ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం | 25 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 4

## యుజిసి నీట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



2

## సంస్కృతి సాంప్రదాయాలతో ఇప్పపువ్వు పండుగ

### హాజరైన జిల్లా ఎస్పీ, ఐ టి డి ఏ పి ఓ, ఎమ్మెల్యే

### ఇప్పపువ్వు వంటకం రుచి చూసినా అధికారులు, ప్రజా ప్రతినిధులు



ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 24, (ప్రజా జ్యోతి) గురువారం ఉదయం ఉట్నూర్ కేబి కాంప్లెక్స్ లోని సమావేశ మందిరంలో 8వ ఇప్ప పువ్వు పండగ కార్యక్రమం గోండ్ వాన పంచాయతీ రాజ్ సెంటర్ సమ స్త, ఐటిడిప సౌజన్యంతో ఆది వాసి సంస్కృతి సాంప్రదాయా లను కాపాడుటం కొరకు అనేక ఆచార వ్యవహారాలను ఇప్ప పువ్వు ఈ కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఇప్ప పువ్వుల తొ తయారు చేసిన వంటకాల ను ప్రదర్శించారు. తదుపరి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివా సి మహిళలు, ఆదివాసి పద్ధ తుల సాంప్రదాయ వంటకాల ను తినిపించారు. ఈ కార్య క్రమానికి హాజరైన ముఖ్య అతిథులు ఇప్పపువ్వు వంట కం రుచి చూశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ ఇప్పపువ్వుతో లడ్డూ! రుచికి రుచి. అద్భుత మైన పోషక విలువలున్న ఈ మిఠాయి కావాలంటే ఆదిలా బాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రానికి వెళ్లాల్సిందే. అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రం లో ఆదివాసీ మహిళలు ఈ లడ్డూలను తయారు చేస్తున్నా రు. వేరే వేరే ప్రాంతం నుంచి మన మొవా లడ్డు తీసుకు పోవడం

..మిగతా 2లో

## జనాల రక్తాన్ని పిండి పీడిస్తున్న వడ్డీ వ్యాపారులపై కొరడా

జిల్లావ్యాప్తంగా 10 మండలాల లో 30 బృందాలతో ఆకస్మిక దాడులు

ప్రజల వద్ద అధిక వడ్డీ వసూ లు చేసే వడ్డీ వ్యాపారుల పై జిల్లా వ్యాప్తంగా 31 కేసులు నమోదు

ఆకస్మిక దాడులతో వడ్డీ వ్యా పారాల వద్ద గల ప్రామిసరీ నో ట్లు, స్టాంప్ పేపర్స్, చెక్కులు, స్థలాల డాక్యుమెంట్ లు స్వాధీ నం

మొత్తం 31 కేసులు

ఆదిలాబాద్ వన్ టౌన్ - 3,
టూ టౌన్ - 3, మావల -3 , ఇచ్చోడ-10, బోథ్ - 6,
ఉట్నూర్- 2, గుడిహత్నూర్ రూరల్ బేలా నార్నూర్
మండలాలలో ఒకటి చొప్పున కేసులు నమో దు

జిల్లాలో అన్ని ప్రాంతాలలో ఏకకాలంలో ఆకస్మిక దాడులు



2

## సేంద్రియ మామిడి పండ్లతో ఆరోగ్యం

ఆదివాసి సేంద్రియ మామిడి పండ్ల స్టాల్‌ను ప్రారంభించిన

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి.. ఖానాపూర్ శాసనసభ్యులు

సహజసిద్ధంగా పండించిన మా మిడి పండ్లను వినియోగించా లని సూచన

ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణ అత్యంత ముఖ్యమ ని ప్రకటన

కాల్షియం కార్బైడ్ పండ్లు మాగ పెట్టడానికి వాడితే అనారోగ్య సమస్యలు వస్తాయి



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 24, (ప్రజా జ్యోతి)** ఎటువంటి రసాయన ఎరువు లు, పురుగుమందులు వాడ కుండా, సుస్థిర వ్యవసాయ పద్ధతుల ద్వారా, సహజంగా పండించినటువంటి మామిడి పండ్లను తినడం వలన ఇటు ఆరోగ్యాన్ని కాపాడుకోవటంతో పాటు, పర్యావరణాన్ని పరిర క్షించవచ్చు అని ఐటిడిఏ ఉ ట్నూరు ప్రాజెక్ట్ అధికారి కు ష్బూ గుప్త ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పేర్కొ న్నారు.గురువారం ఉట్నూర్ రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులైన ఆదివాసి రైతులు ఏర్పాటు చేసినటువంటి ఆది వాసి ఆర్గానిక్ మామిడిపండ్ల స్టోర్ ని ప్రాజెక్ట్ అధికారి కుశ్బూ గుప్తా,స్థానిక శాసనసభ్యుల తో కలిసి ప్రారంభించారు. ఐటీ డీఎ ప్రాజెక్ట్ అధికారి మాట్లాడు తూ కాల్షియం కార్బైడ్ రసా యన మందుని పండ్లను మాగ పెట్టడానికి వాడినట్లయితే అనే క ఆరోగ్య సమస్యలు తలెత్తు తాయని, అటువంటి రసాయ నాలను ఏ వ్యాపారస్తులు కూ డా వినియోగించవద్దని సూ చించారు. రైతులు తాజాగా పండించినటువంటి ఈ సేంద్రి య మామిడి పండ్లను విని యోగదారులు ఉపయోగించు కోవాలని కోరారు. గిరిజన, ఆదివాసీ రైతులకు కావలసిన సహాయ సహకారాలు ఐటీడీఏ అందిస్తామని,

..మిగతా 2లో



## సేంద్రియ మామిడి పండ్లతో ఆరోగ్యం

మొదటి పేజీ తరువాయి...

సాంకేతిక సల హాలు ప్రాజెక్టు ఉద్యాన అధికా రి గుడిమళ్ల సందీప్ కుమార్ అందజేస్తారని, రైతులకు కావ లసినటువంటి శిక్షణ కార్యక్ర మాలు ఐటీడీఏ ద్వారా ఏర్పా టు చేస్తామని తెలిపారు. ఖా నాపూర్ శాసనసభ్యులు మా ట్లాడుతూ రైతులు పండించే ఈ సేంద్రియ మామిడి పండ్లు ఎప్పుడూ తాజాగా ఉంటాయ ని, రుచిగా ఉంటాయని, ఎ లాంటి రసాయనాలు, పురుగు మందులు లేకుండా పండించా రని ఈ ఆదివాసీ రైతులందరికీ తోడుగా ఉండాలని పేర్కొన్నా రు. అవసరమైతే ఈ మామిడి పండ్లను రాష్ట్రస్థాయిలోని ప్ర ముఖులకు, క్యాబినెట్ మంత్రు లకు, తోటి శాసనసభ్యులకు తన సొంత ఖర్చులతో ఖరీదు చేసి పంపిస్తా అని, తద్వారా ఉట్నూరు ప్రాంతం యొక్క మా మిడిపండ్ల యొక్క ప్రాముఖ్య తను వారి అందరికీ తెలియజే స్తానని స్పష్టం చేశారు. ఈ కా ర్యక్రమం లో ప్రాజెక్ట్ ఉద్యాన అధికారి సందీప్ కుమార్, నా బార్డు జిల్లా మేనేజర్ అబ్దుల్ రావూఫ్, సిపిఫ్ సంస్థ అధికారి సత్యనారాయణ, సీఈఓ న్యా ను, తిరుమలేష్, రైతులు అర్క ఉమేష్, జాకు పటేల్, ఉద్యాన విభాగ సిబ్బంది అర్పిత, సాయి రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## చెక్ బౌన్స్ కేసులను రాజీ పద్ధతుల్లో పరిష్కరించుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి**

**నిర్మల్ డివిజన్ రిపోర్టర్, ఏప్రిల్ 24, (ప్రజాజ్యోతి)** జిల్లా ప్రధాన న్యాయమూర్తి బ్యాంకు అధికారులతో చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని బ్యాంకులు, చిట్ ఫండ్స్ లలో నమోదై, పెండింగ్ లో ఉన్న చెక్ బౌన్స్ కేసులను పరస్పర రాజీ మార్గాన పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాన న్యాయమూర్తిని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన ఎ.వీరయ్య ను జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయస్థానంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# సంస్కృతి సాంప్రదాయాలతో ఇప్పపువ్వు పండుగ

మొదటి పేజీ తరువాయి...

సంతోకరమణి తెలి పారు,గిరిజన బాలికలకు,గర్భి ణీ స్త్రీలకు ఎల్లప్పుడూ అంది స్తూ ఉంటే వారు ఆరోగ్యం దృ ఢంగా ఉంటారని అన్నారు. మ న్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రధా ని మోదీ ఇప్పపువ్వు లడ్డూను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ఆదివా సీ మహిళలను ప్రశంసించడం గమనార్హం. ఉమ్మడి ఆదిలాబా ద్ జిల్లాలోని గిరిజన బాలికల్లో రక్తహీనత సమస్య ఎక్కువ. ఆదివాసీ మహిళలు సాధార ణంగా ఇళ్లలో ఇప్పపువ్వు ల డ్డూ తయారు చేసుకోవడం మంచిది అని అన్నారు .ఆ మిఠాయిలోని పోషక విలువల ద్వారా రక్తహీనత సమస్యకు చెక్‌పెట్టే అవకాశం ఉండటంతో లడ్డూ తయారీ కోసమే ప్రత్యే కంగా ఓ పరిశ్రమ పెడితే ఎలా ఉంటుంది? అనే ఆలోచనపై ఐ టీడీఏ అధికారుల కు ప్రశం శించారు .గతంలో 40కిలోలు పోయే లడ్డులు ప్రస్తుతం 2 క్వింటలు అమ్ముడు పోయే దాని పై అభినందించారు.అలా గతంలో జిల్లా కలెక్టర్‌గా పనిచే సిన దివ్య దేవరాజన్ చొరవతో 2019లో ఉట్నూర్ ఎక్స్‌రోడ్డు లో రూ.14 లక్షలతో ఆదివాసీ ల ఆహార కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ ఆదివాసీ భీం బాయి మహిళా గ్రూప్‌నకు చెం దిన 12మంది గిరిజన మహి ళా సంఘం సభ్యులు ఇప్పపు వ్వు లడ్డూలను తయారు చేస్తూ ఉపాధి పొందుతున్నా రు. ఇప్పపువ్వును సేకరించి. నెయ్యి, బెల్లం బాదంపప్పు, జీడిపప్పు, నువ్వులు, పల్లీలు సమపాళ్లలో కలిపి లడ్డూలను తయారు చేస్తున్నారు. తయా రీ కోసం సరుకులను సొంతం గానే సమకూర్చు కుంటు న్నారు.కిలో లడ్డూలను రూ.400కు విక్రయిస్తున్నారు. గిరిజన బాలికల్లో రక్తహీనత సమస్యను అధిగమించేందుకు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్ర మ పాఠశాలల్లో ఆరోగ్య పోష ణమిత్ర పథకంలో భాగంగా ప్రతి బుధ, శుక్రవారాల్లో తలా రెండు లడ్డూల చొప్పున ఇస్తు న్నారు. ఈ లడ్డూ తయారీ గిరి జన మహిళలకు మంచి ఉపా ధిగా మారింది అని వివరించా రు .ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్, ఐటి డిఏ ప్రాజెక్ట్ అధికారి కుశ్బూ గుప్త, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, మహిళా కమిషన్ స భ్యులు కుమ్ర ఈశ్వరి భాయ్ , దురుగు పటేల్, సహకార మిత్ర సంస్థ మేనేజర్ కొమ్ర విట్టల్ రావు, పెషా కోఆర్డినేట్ అరక వసంతరావు, రాయి సెంటర్ల సంఘాల నాయకులు తదిత రులు పాల్గొన్నారు.



## జనాల రక్తాన్ని పిండి పీడిస్తున్న వడ్డీ వ్యాపారులపై కొరడా

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 24, (ప్రజా జ్యోతి):** రైతులు, అమాయక ప్రజల నడ్డి విరుస్తూ వారి రక్తాన్ని పిండి పీడిస్తున్న వడ్డీ వ్యాపార స్తుల పై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్. కొరడా ఝుళిపిస్తున్నారు.బుధవారం ఆదిలాబాద్ జిల్లాలో ఏకకా లంలో 10 మండలాలలో 30 బృందాలతో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా వ్యాప్తంగా 10 మండ లాలలోని 31 కేసులు నమోదు చేశారు. ఈ కేసులలో వడ్డీ వ్యా పారస్తుల వద్ద నుండి ప్రామిస రీ నోట్లు, బాండ్లు, బ్యాంకు చెక్కులు, ఎంపీ పేపర్స్ స్టాంప్, స్టాంప్ పేపర్లు వడ్డీ వ్యాపారుల వద్ద నుండి స్వాధీనం చేసుకు న్నారు. అమాయక ప్రజలను మోసం చేస్తూ ప్రజల అవసరాలకు అధిక వడ్డీలను వసూలు చేసిన వారిపై కఠిన చర్యలు త ప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరిం చారు. జిల్లా ఎస్పీ దూర దృష్టి వల్ల జిల్లాలో అసాంఘిక కార్య కలాపాలను పూర్తిగా రూపు మాపడం జరుగుతుందని భా విస్తున్నారు. ప్రస్తుతం నమోదై న కేసులలో భాగంగా ఆదిలా బాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో మూడు కేసులు, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో మూడు కేసులు, మావల పోలీస్ స్టేషన్ లో మూడు కేసు లు, బోథ్ పోలీస్ స్టేషన్ లో ఆ రు కేసులు, ఇచ్చోడ పోలీస్ స్టే షన్ లో 10 కేసులు, గుడిహ త్నూర్ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు, ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు,ఆదిలాబాద్ రూరల్, బేల, నార్నూర్, మం డలాలలో ఒక్కొక్క కేసు చొ ప్పున మూడు కేసులు నమోద య్యాయి. వీరందరిపై పోలీస్ స్టేషన్ లో సెక్షన్ 3(5)(బి) తె లంగాణ ఏరియా మనీ ల్యాండ రింగ్ యాక్ట్ 1349 కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.



### వారి వివరాలు.

అదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో వివరాలు

అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడ కాలనీకి చెందిన గంపావార్ రాజకుమార్, ఆది లాబాద్ రూరల్ లోని అంకోలి గ్రామానికి చెందిన వద్రపు ఆశ న్న, శాంతినగర్ కు చెందిన వద్రపు ఆశన్న,ఆదిలాబాద్ టూ టౌన్ పరిధిలో వడ్డెర కాలానికి చెందిన దాన్ ల అశోక్, మంజూరుల సీతమ్మ,రవీంద్ర నగర్ కు చెందిన చిథర్వాల్ నందకిషోర్, విద్యానగర్ కు చెందిన బోత్కూర్ వార్ సునీల్ కుమార్, మావల పోలీస్ స్టేషన్ పరిధిలో రామాయ గ్రామానికి చెందిన పన్నాల దయా కర్, కె ఆర్ కే కాలనీకి చెందిన లాలెపు పోసాని, బాలాజీ నగర్ కు చెందిన పండిగోటి పుల్లయ్య, ఎంప్లాయిస్ కాలనీకి చెందిన పవర్ సంజయ్,

### బేల మండలంలో

మన్యాపూర్ గ్రామానికి చెందిన ఆఖరి మనీషా కుమార్,బోథ్ మండలం లో రాయిపల్లి రమాకాంత్, ఈ రుణాల ఉమేష్, జాదవ్ కిషోర్, పాముల గంగారాం, సాయిని భీమన్న, పాముల నడిపి గంగయ్, ఉట్నూర్ మండలం లో బెండప్రేమ్ కుమార్, జాదవ్ రాజేష్,నార్నూరు మండలంలో ఆడే సురేష్, ఇచ్చోడ మండ లంలో పాన్ పట్టే సుభాష్, భాస్కర్ వార్ అమోల్ , దోరే సంజయ్,ఉడాన్సు మోహన్, కదం సుదర్శన్,బలగాం నరేందర్, పాన్ పట్టి సుధాకర్, విజయ్ కుమార్, ఆమ్ టే జ్ఞానేశ్వర్,వన్నెల కృష్ణ ,గుడి హత్నూర్ మండలంలో ఇమ్రాన్, లో ఉన్నారని ఎస్పీ వివరించారు.



## యుజిసి నీట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 24, (ప్రజా జ్యోతి)** త్వరలో జరుగనున్న యుజిసి నీట్ పరీక్ష లకు జిల్లాలో పక డ్బందీగా ఏర్పాట్లు పూర్తి చే యాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. యుజిసి , ఎన్ ఈ ఈ టి ( నీట్) పరీక్ష పై గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామ లాదేవి తో కలసి విద్యా, వైద్య శాఖ, సంబంధిత అధికారులు, ప్రిన్సిపల్స్ తో సమీక్ష నిర్వ హించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ చ్చే నెల మే 4 న మధ్యహ్నం 2.00 గంటల నుండి సాయం త్రం 5.00 గంటల వరకు జర గనున్న నీట్ పరీక్ష కు అన్ని ఏ ర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదే శించారు. పరీక్ష కేంద్రాలలో త్రా గునీరు, నిరంతర విద్యుత్, శా నిటేషన్, బెంచీలు, బస్ సౌక ర్యం తదితర ఏర్పాట్లను పూర్తి చేయాలనీ, అన్నారు.తరగతి గదులు, బెంచీలు, శుభ్రం చే యాలనీ, తదితర ఏర్పాట్లు ఈ నెల 30 లోగా అన్ని పరీక్ష కేంద్రాలలో మౌళిక సదుపాయా లు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, కేంద్రీయ విద్యా లయ ప్రిన్సిపల్ అశోక్, డీఈ ఓ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులకు విజ్ఞప్తి

**నార్నూర్ ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి)** వేసవికాలం సెలవులు అయినాయి ఎండ తీవ్రత ఎక్కువ ఉష్ణోగ్రత దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధరావత్ ప్రవీణ్ నాయక్ అన్నారు రోజురోజుకు పెరుగుతుంది మన పిల్లల్ని జాగ్రత్త గా చూసుకోవాలి మరియు పదవ తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ మరియు ఇతర ఎగ్జామినేషన్ రాసిన పిల్లలు తక్కువ మార్కుల వచ్చాయని మనం ఫెయిల్ అయ్యామని అతనికి ఎక్కువ నాకు తక్కువ మార్కులు వచ్చాయని నిరాశ పడకూడదు ఎగ్జామినేషన్ ఈరోజు కాకపోయినా ఇంకోసారి కూడా రాయవచ్చు కానీ ఏలాంటి నిర్ణయాలు తీసుకోవద్దు మరియు వాగులు బావుల కాడ ఈత కోసం వెళ్లకూడదు మరియు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు పిల్లలు వాహనాలు స్పీడ్ గా నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది మీ తల్లిదండ్రులు మీకోసం ఎదురు చూస్తుంటారు దయచేసి ద్విచక్రవాహనాలు కార్లు నడపరాదు మీ ప్రాణాలను కాపాడండ



# పోలీసు జాకిలం తారకు ఘనంగా అంతఃక్రియలు

**దివికెగిసిన పోలీసు జాగిలం తార**

**2013 బ్యాచ్‌లో పోలీసు వ్య వస్థలోకి వచ్చిన జాగిలం తార**

**పేలుడు పదార్థాలను కనుకోన డంలో సేవలందించిన జాగిలం తార**

**వివిపిలు జిల్లాలో కార్యక్రమాల సమయంలో భద్రతా విష యంలో**

**సేవలందించిన పోలీ సు జాగిలం**



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 24, (ప్రజా జ్యోతి)** పోలీసు జాకీలం తారా దీవికె గీసింది. తారాకు గురువారం పోలీసులు ఘనంగా అంత్యక్రి యలు నిర్వహించారు. 2013 బ్యాచ్ చెందిన పోలీసు జాగి లం తారా ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు పేలుడు పదార్థాలు కనుగొనడంలో సేవలందించి, గురువారం మరణించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అంతక్రియలలో జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపీఎస్ పాల్గొ ని పోలీసు జాగిలం తారాకు శాలువా, పూలమాలలు అలం కరించి నివాళులర్పించారు. తార అందించిన సేవలకు జి ల్లా ఎస్పీ సెల్యూట్ చేస్తూ తన సేవలకు సరైన గౌరవం అందిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎ స్పీ మాట్లాడుతూ పోలీసు జా గిలం తారా పేలుడు పదార్థాల ను కనబడడంలో, విఐపి లు జిల్లా పర్యటన సందర్భంగా భద్రతా విషయంలో తనిఖీల నిర్వహించడంలో పోలీసు జా గిలం తార విశేషమైన సేవలు అందించిందని కొనియాడారు. పోలీస్ జాగిలాలు అన్నింటికి మించి సదుపాయాలు, సౌక ర్యాలు కల్పించాలని అధికారు లను ఆదేశించారు. ఎం డాకా లం దృష్ట్యా ప్రతి ఒక్క జాగిలా నికి కూలర్ సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో రిజ ర్వ్ ఇన్స్పెక్టర్ లో డి వెంకట్, టి మురళి, డాగ్ స్క్వాడ్ సి బ్బంది పి రమేష్, టి తిరుమ లేశ్ తదితరులు పాల్గొన్నారు.



## పదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతాయి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**10 మంది కి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి**

**కానిస్టేబుల్ నుండి హెడ్ కాని స్టేబుల్ గా పదోన్నతి పొందిన 10 మంది సిబ్బంది.. పదోన్నతి చిహ్నాన్ని అలంక రించిన జిల్లా ఎస్పీ**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 24, (ప్రజా జ్యోతి)** పోలీసు వ్యవస్థలో నిరంతరం గా సేవలందించి గురువారం పదోన్నతి పొందుతున్న కాని స్టేబుల్ లకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి అభినం దనలు తెలియజేశారు. ఆది లాబాద్ జిల్లా లో విధులు నిర్వర్తిస్తున్న పదిమంది పోలీ సు కానిస్టేబుల్ లకు హెడ్ కాని స్టేబుల్ గా పదోన్నతి పొందడం జరిగింది. మొత్తం 28 మందికి పదోన్నతిరాగా అందులో ఆది లాబాద్ జిల్లా వారు పదిమంది ఉండటం సంతోషకరం. జిల్లా లో పనిచేస్తున్న పదిమంది సి బ్బందికి నిర్మల్, జగిత్యాల్ జి ల్లాలు కేటాయించారు. ఈ సం దర్భంగా జిల్లా ఎస్పీ పదోన్నతి పొందిన సిబ్బందిని పోలీసు ముఖ్య కార్యాలయానికి ఆహ్వా నించి చిహ్నాన్ని అలంకరించి అభినందనలు తెలియజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదో న్నతితో బాధ్యతలు మరింత అధికమవుతాయని తెలియ జేస్తూ, మరింత కృతనిశ్చయం తో పోలీసు వ్యవస్థకు సేవలం దించాలని తెలిపారు.

**పదోన్నతి పొందిన సిబ్బంది ఆదిలాబాద్ జిల్లా నుండి బదిలీ అయిన స్థానం**

1) జి సుభాష్ – నిర్మల్
2) ఈ సుదర్శన్ – నిర్మల్
3) ఎ ప్రకాష్ రెడ్డి –నిర్మల్
4) ఎం వీర ప్రకాష్ – నిర్మల్.
5) బి గంగారెడ్డి – నిర్మల్.
6) పి శివాజీ – జగిత్యాల్.
7) ఏం రమణ – జగిత్యాల్.
8) డి వెంకటి – జగిత్యాల్.
9) లక్ష్మణరావు – జగిత్యాల్.
10) ఏ వెంకటరమణ – జగిత్యాల్.

జిల్లాలకు బదిలీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేంద్రరావు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు

వాంకిడి మండలం లోని సమేల జీపీ లో గురువారం రోజున యం జి ఏ న్ ఆర్ఇ జి ఎస్13లక్షల రూపాయలు సీసీ రోడ్ ను కొమురంభీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షులు కొక్కిరలా విశ్వప్రసాద్ రావ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురునులే నారాయణ గారు, యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, మాజీ యూత్ నియోజకవర్గం అధ్యక్షులు జీవన్, నాగభూషన్, సంతోష్, మాజీ సర్పంచ్ తిరుపతి, గ్రామ పటేల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .




## జిల్లాలో రౌడీయిజాన్ని కనుమరుగు చేస్తాం

**ప్రతినెల రౌడీలపై తనిఖీలు**

**పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**జిల్లా ప్రజలకు ప్రశాంత వాతా వరణం కల్పించడమే, నేర ర హిత సమాజాన్ని నిర్మించడం లక్ష్యం**

**ఎలాంటి నేరాలకు, అసాంఘిక కార్యకలాపాలకు, బెదిరింపు లకు, దందాలకు పాల్పడరాదు**

**ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో రౌడీ షీట్లు ఉన్న వారి తో రౌడీ మేల నిర్వహణ**

**పద్ధతి మార్చుకొని వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తాం**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 24, (ప్రజా జ్యోతి)** జిల్లాలో రౌడీయిజాన్ని కనుమరుగు చేస్తామని ప్రతి నెల రౌడీలపై తనిఖీలు నిర్వహిస్తూ పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ హెచ్చరించారు. జిల్లా ప్రజలకు ప్రశాంత వాతావరణ కల్పించడమే నేర రహిత సమాజాన్ని నిర్మించడమే తమ లక్ష్యమని అన్నారు ఎలాంటి నేరాలకు అసాంఘిక కార్యకలాపాలకు బెదిరింపులకు దందాలకు పాల్పడరాదని ఆదిలాబాద్ సబ్ డివిజన్ పరిధిలో రౌడీషీత్తు ఉన్న వారితో రౌడీ మేళా నిర్వహించి పద్ధతి మార్చుకోవాలని వివరిస్తామని లేని ఎడల వారిపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. రౌడీలు ప్ర వర్తన మార్చుకోకపోతే అన్ని రకాలుగా అణచివేస్తామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ హెచ్చరించారు. గురు వారం ఉదయం స్థానిక ఆదిలా బాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆదిలాబాద్ సబ్ డివిజన ల్ పరిధిలో రౌడీషీట్లు నమోదై న వారితో రౌడీ మేళ సమావే శం నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ మాట్లాడుతూ రౌడీయిజం ని ర్వహిస్తే చట్టపరమైన కేసులు నమోదు చేస్తూ అన్ని రకాలు గా అష్టదిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. సత్ప్రవర్తన క లిగిన వారికి రౌడీషీట్లు తొల గించి సరైన న్యాయం చేస్తామ ని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో నూ ప్రజలను బెదిరించడం, డ బ్బులు వసూలు చేయడం, రౌడీయిజం చేయడం లాంటివి మానుకోవాలని సూచించారు. రౌడీలపై ఉన్న కేసుల వివరాల ను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ, నమోదైన కేసులను న్యాయ స్థానాల నందు శిక్షణ పడేవి ధంగా కృషి చేస్తూ బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు ప్ర శాంత వాతావరణ కల్పించ డా నికి తన వంతు పూర్తిస్థాయిలో కృషి చేస్తూ విధులు నిర్వర్తించ డం జరుగుతుందని తెలిపారు. రౌడీషీట్లో ఉన్న వారందరూ మ ళ్ళీ తిరిగి గంజాయి దందా మ ట్కా దందా, రౌడీ ఇజం, హత్య లు, హత్యాయత్నాలు, నేరా లు, ప్రజలను బెదిరించడం, కో ట్లాటలు, గొడవలు, లాంటివి మొదలుపెట్టిన వారిపై పిడి యాక్టర్ నమోదుకు సైతం వెన కాడ బోనని హెచ్చరించారు. అదేవిధంగా సోషల్ మీడి యా లో కత్తులతో పోస్టులు పెట్ట డం, రెచ్చగొట్టడం, రౌడీయిజా న్ని ప్రోత్సహిస్తూ ప్రజలను భ యభ్రాంతులను గురి చేయ డం, లాంటివి చేస్తే సహించేది లేదని తెలిపారు. నేరాలు లేని సమాజాన్ని తయారు చేయడా నికి జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి, సిఐలు బి సునీల్ కు మార్, సిహెచ్ కరుణాకర్ రా వు, డి సాయినాథ్, కే ఫణి ధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రవాద ఊచకోతకు నిరసనగా ముస్లింల కొవ్వొత్తుల ర్యాలీ

**ఇండియా జిందాబాద్**

**ఉగ్రవాదం నశించాలంటూ నినాదాలు**

**ఖానాపూర్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** పర్యాటకులపై పాక్ ఉగ్రవాదుల ఊచకోతకు నిరసనగా ఖానాపూర్ పట్టణంలో ముస్లింలు ర్యాలీ నిర్వహించి ఇండియా జిందాబాద్ ఉగ్రవాదం నశించాలంటూ నినాదాలు చేశారు స్థానిక ఎన్టీఆర్ చౌక్ నుండి తెలంగాణ తల్లి చౌక్ వరకు రాత్రి ముస్లిం మైనార్టీలు పార్టీల కతి తంగా కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు అమరులైన కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి ఉగ్రవాద చర్యల్ని తీవ్రంగా ఖండిడించారు తక్షణ చర్యలుగై కొని ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఉగ్రవాద చర్ల పట్ల పలువురు మాట్లాడారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఖలీల్ షబ్బీర్ పాషా సలీం ఖాన్ షేక్ హైమద్ డాక్టర్ కాజా ఇర్ఫాన్ నసీర్ వాహబ్ మెహరాజ్ షకీల్ కాజా సాజిద్ అప్సర్ అఖిల్ లు పాల్గొన్నారు శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య స్థానిక సీఐ అజయ్ ఆధ్వర్యంలో పోలీసు లు జగన్నాథ్ చౌక్ వరకు ర్యాలీకి బందోబస్తు ఏర్పాటు చేశారు నిరసన కార్యక్రమం శాంతి యుతంగా జరిగింది



## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్రమబద్ధీకరించుకున్న వారిని సన్మానించిన అదనపు కలెక్టర్

**నిర్మల్ డివిజన్ రిపోర్టర్, ఏప్రిల్24 (ప్రజాజ్యోతి).** ఆమోదం పొందిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు, క్రమబద్ధీకరణ రుసుమును చెల్లించి తమ దరఖాస్తులను రెగ్యులరైజ్ చేసుకున్న జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతానికి చెందిన పలువురిని జిల్లా స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పుష్పగుచ్ఛాలనిచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు అందరికీ వీరు ఆదర్శమని తెలిపారు. ఈ నెలాఖరుతో ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25 శాతం రాయితీ ముగుస్తుందని అన్నారు. కావున ఆమోదం పొందిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ దరఖాస్తులను క్రమబద్ధీకరించుకోవాలని తెలిపారు.




## నేడే జాబ్ మేళా

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఈ రోజు ఉదయం 10.30 గం.లకు జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో గల మిమ్స్ డిగ్రీ కళాశాలలో మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి శిక్షణ అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ లో మంచిర్యాల పరిసర ప్రాంతాలలో 30 బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్ పోస్టులు భర్తీ చేసేందుకు 18-30 సం.ల వయస్సు, డిగ్రీ అర్హత కలిగి ఉండాలని, శ్రీవిజయ బయో ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్-హైదరాబాద్ కంపెనీలో మంచిర్యాల పరిసర ప్రాంతాలలో 30 సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, 10 గ్రూప్ లీడర్స్, 10 టీమ్ మేనేజర్ పోస్టులకు 10-20 సం॥ల వయస్సు, ఎస్.ఎస్.సి. ఇంటర్, డిప్లొమా %ం% బి.ఎస్సి. అగ్రికల్చర్, ఎం.బి.ఎ. మార్కెటింగ్ అర్హత కలిగి ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు 9666155347, 9640731731, 9110368501 నంబర్లలో సంప్రదించవచ్చని, అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి పూర్తి ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):** ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ఉచితంగా అందించేందుకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్మెంట్ (టాస్క్) ద్వారా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని కలెక్టరేట్ పరిపాలన అధికారి సంతోష్, టాస్క్ ఆర్.సి. మేనేజర్ జి. సాయికుమార్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 30 రోజుల పాటు అర్హత గల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించి వారి ఉ పాధి అవకాశాలను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి, సిం౦, జావా, పైథాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్, ఇంటర్వ్యూ నైపుణ్యాలలో శిక్షణ అందించడం జరుగుతుందని, అభ్యర్థుల వయస్సు 18-30 సం.ల మధ్య ఉండాలని, డిగ్రీ, డిప్లొమా, బి.టెక్ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం నైపుణ్యత గల అభ్యర్థులకు ఉపాధి అవకాశానికి సహాయం అందించబడుతుందని తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 25వ తేదీ లోగా తమ వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఈ నెల 28వ తేదీన శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# తప్పని తెలిసినా తప్పుడు పనులు చేస్తున్నారా?

### తప్పుడు పత్రాలతో పట్టా మార్పుకు కోటి రూపాయల ఒప్పందం నిజమేనా..?

### తప్పని తెలిసినా పట్టాలు మార్చేందుకు ఓ రెవెన్యూ అధికారి విశ్వ ప్రయత్నం

### నిద్రావస్థలో అధికార యంత్రాంగం



**ప్రజాజ్యోతి ఏప్రిల్ 24(చెన్నూరు)** తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రం, తప్పుడు కుటుంబ సభ్యుల నిర్ధారణ ధ్రువీకరణ పత్రాలను వినియోగించి చెన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో పలువురు రెవెన్యూ అధికారులు తప్పుడు పనులు నిర్వహిస్తున్నట్లుగా ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 56ఎకరాల మండలంలోని ఆస్నాద్ గ్రామ శివారులో గల భూములను ఓ అనామకుడి పేరున మార్చేందుకు గానూ చెన్నూరు పట్టణానికి చెందిన ఓ ఇంటర్నెట్ సెంటర్ నిర్వాహకుడు , ఎమ్మెల్యే అనుచరుడైన ఓ కాంగ్రెస్ నేతలతో కలిసి చెన్నూరు రెవెన్యూ అధికారులతో కోటి రూపాయల ఒప్పందం కుదుర్చుకుని భారీ కుంభకోణానికి తెర లేపుతున్నారని ఆరోపణలు ఉన్నవి. 75ఏళ్ల నాటి మహ్మద్ మూసా, రహీం అనే ఇద్దరు నావాబులు ఉమ్మడి పట్టాదారులుగా 56ఎకరాల భూమి కలిగి ఉండగా, వారి పేరున గల భూములను పక్కా ప్రణాళికలతో ఛేజిక్కించుకునే ప్రయత్నంగా, వారిరువురిని తండ్రి, కొడుకులుగా పేర్కొంటూ చెన్నూరు మున్సిపల్ కార్యాలయం నుండి తప్పుడు ధ్రువీకరణ పత్రం పొందడమే కాకుండా ఓ అనామకుడిని వారి వారసునిగా పేర్కొంటూ నిర్మల్ జిల్లా కేంద్రం నుండి ఓ కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం సృష్టించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఓ కీలక రెవెన్యూ అధికారి సైతం అక్రమార్కులకు సహకరిస్తుండగా, తప్పుడు పద్ధతిలో పట్టాలు మార్చి అట్టి భూములను సాగు చేసుకుంటున్న అమాయక రైతుల వద్ద కోట్లలో వసూళ్లు చేసినట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇట్టి విషయమై స్థానిక తహసీల్దార్ మల్లికార్జున్ ను వివరణ కోరగా, మహ్మద్ మూసా, రహీం అనే ఇరువురు వ్యక్తుల పేరున 75ఏళ్లుగా ఆస్నాద్ శివారులో భూములు ఉన్నట్లు రికార్డులు నమోదు చేసి ఉండగా, ఇటీవలే అట్టి భూములు మూసా పేరున మార్చబడినా అందుకు సంబంధించిన పత్రాలు కార్యాలయంలో లేవని, కొద్ది రోజుల క్రితం జావీద్ అనే వ్యక్తి మూసా అతని తండ్రిగా పేర్కొంటూ మరణ ధ్రువీకరణ పత్రంతో అట్టి భూములకు అతడే వారసుడుగా తెలిపే కొన్ని ధ్రువీకరణ పత్రాల ద్వారా విచారణ చేపట్టి పట్టాలు మారుస్తున్నట్లు తహసీల్దార్ మల్లికార్జున్ తెలిపారు.

# నూతన జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా శ్రీమతి ఎస్ శ్రీవాణి

### మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ జి జానకి షర్మిల

నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి ) నిర్మల్ జిల్లా నూతనంగా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా శ్రీమతి ఎస్.శ్రీవాణి నియమితులై బాధ్యత స్వీకరించారు ఈ సందర్భంగా గురువారం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి కార్యాలయంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, అవినాష్ కుమార్ ఏ.ఎస్పీ భైంసా, రాజేష్ మీన ఏ.ఎస్పీ నిర్మల్, నిర్మల్ పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ నిర్మల్ గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# వేసవిలో చేపల పెంపకంపై జాగ్రత్తలు తీసుకోవాలి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** వేసవి వాతావరణ పరిస్థితులలో చేపల పెంపకంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్. అవినాష్ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు చేపల పెంపకాన్ని ప్రభావితం చేస్తాయని, జలాశయాలలో నీటి మట్టము క్రమేపి తగ్గుతుందని, ఈ విషయమై మత్స్యకారుల సంఘాలు, సభ్యులు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. సంఘం పరిధిలో చెరువులు, కుంటలలో నీటి మట్టం తగ్గిన ఎడల త్వరగా చేపలు పట్టుకోవాలని, 2024-25 సంవత్సరానికి గాను లీసు (చెరువు రకం) చెల్లించి చేపలు పట్టుబడి చేయాలని తెలిపారు. జిల్లాలో అధికంగా వర్షాధార చెరువులు, కుంటలు ఉన్నాయని, చెరువులోని నీటి నాణ్యత, లోతు, విస్తీర్ణం, చేపల కదలికలు ప్రతి రోజు గమనించాలని, కొన్ని చేపలను పట్టి పెరుగుదల, రంగు, తోక, రెక్కల స్వభావము ఇతర లక్షణాలను పరిశీలించాలని, తేడా ఉన్నట్లయితే మత్స్యశాఖ అధికారి సలహాలు, సూచనలు తీసుకొని నివారణ, నియంత్రణ చర్యలు చేపట్టి ఆర్థిక నష్టాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. ఉదయం సమయంలో చెరువు పైభాగంలో చేపలు నోరు తెరుచుకొని తిరుగుతుంటే ప్రాణవాయువు కొరత ఉందని తెలుసుకొని చెరువులో నీరు పెట్టడం, పెద్దగా పెరిగిన చేపలను పట్టి విక్రయించాలని, తద్వారా చేపల సాంద్రత తగ్గడం వలన ప్రాణవాయువు కొరతను అధిగమించవచ్చని తెలిపారు. చెరువులో నీటి నాణ్యత తగ్గినప్పుడు సున్నాన్ని ఒక హెక్టారుకు 100 నుండి 250 కేజీల వరకు చల్లడంతో నాణ్యతతో పాటు ప్రాణవాయువు శాతం పెరిగి ఉదని సూచిక అదుపులో ఉంటుందని తెలిపారు. చెరువులో కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని, లేకపోతే రాత్రి సమయంలో అవి విడుదల చేసే కార్బన్-డై-ఆక్సైడ్ కారణంగా ప్రాణవాయువు కొరత ఏర్పడి చేపలు చనిపోయే ప్రమాదం ఉంటుందని, ఈ సందర్భంలో విషం కలిపారనే అపోహలను నమ్మకుండా నిజనిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. వ్యాధితో చేపలు చనిపోయిన వెంటనే వాటిని నీటి నుండి తొలగించి చెరువుకు దూరంగా కాల్చివేయాలని / భూమిలో పూడ్చి వేయాలని, వెంటనే సున్నాన్ని ఒక హెక్టారుకు 100 నుండి 250 కేజీల మోతాదులో చల్లాలని, ఇంకా అదుపులోకి రాకుంటే నీటి నాణ్యత పెంచే రసాయనాలు బి.కె.సి. (బెంజాల్ కొలియం క్లోరైడ్)ను ఒక హెక్టార్ కు ఒక లీటర్ చొప్పున నీటిలో కలిపి చెరువులో చల్లాలని, అయినప్పటికీ మార్పు లేకపోతే ఆంటీ బయోటిక్ మందులను సూచించిన మోతాదులో మేతతో పాటు కలిపి ఇవ్వాలని తెలిపారు. నీటిలో ప్రాణవాయువు పెంపొందించేందుకు చెరువులోని నీటిని మోటార్ల ద్వారా రీసైక్లింగ్ చేసుకున్న ఎడల విష వాయువులు తగ్గి ప్రాణవాయువు శాతం పెరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మత్స్యశాఖ సంఘం పరిధిలోని 368 చెరువులు, కుంటలలో చేపల రక్షణకు సూచనలు పాటించి రాబడి పొందాలని తెలిపారు.

